మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 141
పేజీలు : 3

ఆదివారం 14 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## మెస్సీ మ్యాచ్ నిమిత్తం హైదరాబాద్‌కు రాహుల్‌గాంధీ

- స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా ,డిసెంబర్ 13, హైదరాబాద్ బ్యూరో:**



హైదరాబాద్‌లో ప్రస్తుతం మెస్సీ మేనియా కొనసాగుతుంది. కాసేపట్లో ఉప్పల్ వేదికగా మెస్సీతో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరగనుంది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మెస్సీ మధ్య ఫుడ్‌బాల్ మ్యాచ్ కూడా జరగనుంది. అయితే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహల్‌గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. అనంతం ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం అక్కడి నుంచి ఉప్పల్‌కు చేరుకోనున్నారు ఇద్దరు నేతలు. అక్కడ సీఎం రేవంత్ రెడ్డి, మెస్సీ మధ్య జరిగే ఫుడ్‌బాల్ మ్యాచ్‌ను రాహుల్ గాంధీ వీక్షించనున్నారు. అనంతరం తిరిగి ఢిల్లీ వెళ్తారు.



## ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం

- స్టేజ్-3 ఆంక్షలు అమలు

**టి మీడియా ,డిసెంబర్ 13, ఢిల్లీ బ్యూరో :**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదైంది. 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజధాని నగరంలో ఆంక్షలు అమల్లోకి తెచ్చారు.తీవ్ర వాయు కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో జీఆర్ఏపీ స్టేజ్-3 ఆంక్షలు అమలు చేస్తున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. అనవసరమైన నిర్మాణాలు, కూల్చివేత పనులు, రాత్రి క్రషింగ్, మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించారు. అంతేకాదు డీజిల్‌తో నడిచే పాత వాహనాలకు ఢిల్లీలోకి ప్రవేశం లేదు. మరోవైపు విద్యాసంస్థలకు కూడా ప్రభుత్వం కీలక విజ్ఞప్తి చేసింది. హైబ్రిడ్ పద్ధతిని అవలంభించాలని సూచించింది. ఐదవత తరగతి వరకూ పిల్లలకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని సూచించింది. ఢిల్లీ-ఎన్సీఆర్‌లోని కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని సూచించింది.

**కాలుష్య కోరల్లో ఢిల్లీ**

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగానే నమోదయ్యాయి. ఇవాళ ఢిల్లీలో ఓవరాల్ ఏక్యూఐ 387గా నమోదైంది. వజీర్‌పూర్‌లో అత్యధికంగా ఏక్యూఐ లెవెల్స్ 443గా నమోదయ్యాయి. ఆ తర్వాత జహంగీర్‌పురిలో 439, వివేక్ విహార్‌లో 437, రోహిణి, ఆనంద్ విహార్ ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 434 చొప్పున, అశోక్ విహార్‌లో 431, సోనియా విహార్, డీటీయూలో 427 చొప్పున, నరేలాలో 425, బవానా ప్రాంతంలో 424, నెహ్రూ నగర్‌లో 421, పట్పర్‌గంజ్‌లో 419, ఐటీవోలో 417, పంజాబీ బాగ్‌లో 416, ముండ్కా ప్రాంతంలో 415, బురారీ క్రాసింగ్ వద్ద 413, చాందినీ చౌక్ ఏరియాలో 412, ఢిల్లీ యూనివర్సిటీ నార్త్ క్యాంపస్ ప్రాంతంలో 401గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి. ఎన్సీఆర్ ప్రాంతంలోనూ వాయు కాలుష్యం

మిగతా 3లో..

# బస్తర్ ఒలింపిక్స్‌లో మాజీ మావోయిస్టులు

- సత్తా చాటేందుకు బరిలోకి
- నాడు అడవుల్లో ప్రాక్టీస్‌తో రాటుదేలారు

**టి మీడియా ,డిసెంబర్ 13, బస్తర్ :**

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోట. డివిజన్ స్థాయి 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీలు డిసెంబరు 11న జగదల్‌పూర్‌లో ప్రారంభమయ్యాయి. బస్తర్ ప్రాంతం పరిధిలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన 761 మంది మాజీ మావోయిస్టులు కూడా ఈ అథ్లెట్ల జాబితాలో ఉండటం విశేషం. వీరిలో చాలామంది మహిళలు సైతం ఉన్నారు. ఒకప్పుడు భద్రతా బలగాలు, పోలీసులపై దాడి కోసం శక్తియుక్తులను ఉపయోగించిన మాజీ మావోయిస్టులు, ఇప్పుడు తమ అథ్లెటిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరితో భళా అనిపిస్తున్నారు.

**నాడు అడవుల్లో నేడు బస్తర్ ఒలింపిక్స్'లో**

మాజీ మావోయిస్టులు గతంలో అడవుల్లో ఉన్నప్పుడు శారీరక ఫిట్‌నెస్ కోసం చాలా రకాల క్రీడలు ఆడేవారు. రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ వంటి క్రీడలను ప్రాక్టీస్ చేసేవారు. లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం చిన్నపాటి కాలువల పైనుంచి దూకేవాళ్లు. తుపాకులతో నిర్దిష్ట లక్ష్యాన్ని గురిపెట్టి షఉట్ చేయడాన్ని అభ్యాసం చేసేవారు. వీటికి తోడు రోజూ ఉదయాన్నే వ్యాయామాలు చేసేవారు. ఈ ఫిట్‌నెస్ దన్నుతో భద్రతా బలగాలు, పోలీసు టీమ్‌లపై దాడులు చేసేవారు. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ మావోయిస్టులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, ఫిట్‌నెస్‌ను చాటుకునేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**అడవుల్లో అలా ప్రాక్టీస్ చేసేవాళ్లం**

"నా పేరు మున్నా మాండవి. పాఠశాల దశలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లా ఓర్చా బ్లాక్ పరిధిలోని ఒక ఆశ్రమంలో చదువుకునే వాడిని. ఆ సమయంలో మావోయిస్టు సంస్థ సభ్యులు చేతన థియేటర్ గ్రూప్ ద్వారా కళా ప్రదర్శనను నిర్వహించారు. నేను దాన్ని చూసి ప్రభావితుడినై మావోయిస్టులలో చేరిపోయాను. నాకు మావోయిస్టు సంస్థలోని బాల్ సంగం విభాగంలో ఒక పదవిని ఇచ్చారు. అనంతరం మావోయిస్టు పార్టీ సభ్యుడిగా మారాను. నాకు సింగిల్ షాట్ రైఫిల్‌ను ఇచ్చారు. దానితో రోజూ షఉటింగ్‌ను ప్రాక్టీస్ చేయించేవారు. అడవుల్లో ఉండగా విల్లు, బాణాలతో ఆర్చరీని కూడా ప్రాక్టీస్ చేసేవాళ్లం. ఫిట్‌నెస్ కోసం మాతో వాలీబాల్, రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్ వంటి క్రీడలను మావోయిస్టులు ఆడించేవారు. కొంతకాలం క్రితమే నేను మావోయిస్టు సంస్థ నుంచి బయటికి వచ్చేశాను. ఇప్పుడు బస్తర్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో తలపడుతున్నాను" అని మాజీ మావోయిస్టు మున్నా మాండవి తెలిపారు. **(మున్నా మాండవి, మాజీ మావోయిస్టు)**





**వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్‌లో సత్తా చాటుతా**

"నా పేరు శ్యామ్ కశ్యప్. నేను 2018 సంవత్సరంలో మావోయిస్టు ఉద్యమంలో చేరాను. నాకు తుపాకులను ఇచ్చారు. వాటితో షఉట్ చేయడాన్ని మావోయిస్టులు నేర్పించారు. ఫిట్‌నెస్ కోసం అడవుల్లోనే మాతో రన్నింగ్ చేయించేవారు. లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ చేయించేవారు. వాలీబాల్ ఆడించేవారు. కొంత కాలం క్రితమే నేను జనజీవన స్రవంతిలో కలిసిపోయాను. ఆనాడు భద్రతా బలగాలతో పోరాటం కోసం నా ఫిట్‌నెస్‌ను ఉపయోగించాను. నేడు నా ట్యాలెంట్‌ను చాటుకునేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీల్లో పాల్గొంటున్నాను. వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్ విభాగాల్లో నా సత్తాను చాటుతాను" అని మాజీ మావోయిస్టు శ్యామ్ కశ్యప్ తెలిపారు. **(శ్యామ్ కశ్యప్, మాజీ మావోయిస్టు)**

**కాలువల పైనుంచి హై జంప్ చేసేవాళ్లం**

'నా పేరు సుబరు పొదియాం. నేను 2009లో మావోయిస్టు సంస్థలో చేరాను. డీసీవీఎం పదవిని మావోయిస్టు సంస్థ ఆనాడు నాకు ఇచ్చింది. నా దగ్గర ఎస్ఎల్ఆర్ రైఫిల్ ఉండేది. దానితో రోజూ షఉటింగ్‌ను ప్రాక్టీస్ చేయించేవారు. ప్రతిదినం మాతో అడవుల్లో రన్నింగ్ చేయించేవారు. హైజంప్, లాంగ్ జంప్ కోసం కాలువలను దాటించే వాళ్లు.. ఎక్కువగా కబడ్డీ, ఖోఖో ఆడించేవారు. అప్పట్లో మావోయిస్టుల తరఫున భద్రతా బలగాలతో తలపడ్డాను. చివరకు తప్పును గ్రహించి 2025 అక్టోబరు మావోయిస్టు సంస్థ నుంచి బయటికి వచ్చేశాను. ఇప్పుడు నా క్రీడా నైపుణ్యాలను చూపించేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీలకు వచ్చాను" అని మాజీ మావోయిస్టు సుబరు పొదియాం పేర్కొన్నారు. (సుబరు పొదియాం, మాజీ మావోయిస్టు)









## మెస్సీ విగ్రహావిష్కరణ

**టి మీడియా ,డిసెంబర్ 13, కోల్‌కతా:**

అర్జెంటీనా సూపర్‌స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ తన మూడు రోజుల పర్యటనలో భాగంగా నాలుగు నగరాల 'గోట్ ఇండియా టూర్ 2025' కోసం శనివారం కోల్‌కతాకు చేరుకున్నారు. కోల్ కతాలోని లేక్ టౌన్ లో తన 70 అడుగుల విగ్రహాన్ని ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ ఆవిష్కరించారు. తర్వాత సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముందుగా అభిమానులను మెస్సీ కలవడంతో కరచాలనం చేసి ఆటోగ్రాఫ్ లు తీసుకున్నారు. తర్వాత టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ గంగూలీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీలను కలిశారు.కాగా, తమ అభిమానిని చూసేందుకు వేలాది మంది డిసెంబర్ చలిని సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత వరకు వేచి ఉండి ఆయనకు ఘన స్వాగతం పలికారు. శనివారం తెల్లవారుజామున 2.26 గంటలకు బార్సిలోనా ఫుట్‌బాల్ దిగ్గజం నగరంలో అడుగుపెట్టడంతో, ఆ నగరం ఉత్సాహంతో ఉర్రూతలూగింది. అంతర్జాతీయ రాకపోకల విభాగంలోని గేట్ 4 నినాదాలు, జెండాలు, మెరుస్తున్న ఫోన్లతో హోరెత్తే సముద్రంలా మారిపోయింది. అభిమానులు తమ అభిమాన క్రీడా తారను ఒక్క క్షణం చూడటానికైనా గేట్ల మధ్య పరుగులు తీశారు.

## ముగిసిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్

### మెస్సీ జట్టుపై రేవంత్ రెడ్డి జట్టు విజయం

**టి మీడియా ,డిసెంబర్ 13,హైదరాబాద్:**




ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు. గోట్ ఇండియా టూర్‌లో భాగంగా నేడు నగరానికి చేరుకోనున్నారు. సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న మెస్సి, నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్తారు. అతనితో పాటు 200 మందితో కూడిన జంబో సిబ్బంది ఉంటుంది. సింగరేణి ఆర్‌ఆర్ జట్టు తరఫున ఆడిన సీఎం రేవంత్‌రెడ్డిసింగరేణి ఆర్‌ఆర్ టీమ్ తరఫున రేవంత్ రెడ్డి మైదానంలోకి దిగారు. మ్యాచ్ లో సీఎం రేవంత్ రెడ్డి గోల్ కొట్టారు. మ్యాచ్ లో లియోనెల్ మెస్సీ రెండు గోల్స్ కొట్టాడు. ఇరు జట్లతో కలిసి రేవంత్ రెడ్డి, మెస్సీ ఫొటోలు దిగారు. మెస్సీ గ్యాలరీలో ఉన్న అభిమానులకు ఫుట్ బాల్ కిక్ చేసి గిఫ్ట్ గా ఇచ్చారు.విన్నర్, రన్నరప్ జట్ల సభ్యులకు ట్రోఫీలు అందించిన మెస్సీ, రేవంత్‌రెడ్డిహైదరాబాద్ వచ్చి తెలుగు ప్రజలను కలవడం సంతోషంగా ఉంది: మెస్సితెలుగు ప్రజలు చూపించిన అభిమానం నాకు ఎంతో శక్తి ఇచ్చింది . తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు: లియోనెల్ మెస్సి

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపు

## ట్రంప్ పరిపాలనపై దావా

**టి మీడియా , డిసెంబర్ 13, వాషింగ్టన్:**




కొత్త హెచ్-1బీ వీసా పిటిషన్లపై విధించిన %వి%100,000 రుసుముపై అమెరికాలోని 20 రాష్ట్రాలు ట్రంప్ పరిపాలనపై దావా వేశాయి. ఈ విధానం చట్టవిరుద్ధమని, విద్య, ఆరోగ్య సంరక్షణతో సహా ముఖ్యమైన ప్రజా సేవలను బెదిరిస్తుందని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా దావాకు నాయకత్వం వహిస్తున్నారు. దేశ రాజ్యాంగాన్ని విస్మరించి ఎక్కువ రుసుము విధించే అధికారం ఏ అధ్యక్షుడికి లేదన్నారు. అధ్యక్షుడు ట్రంప్ చట్టవిరుద్ధమైన %వి%100,000 హెచ్-1బీ వీసా రుసుము ప్రభుత్వ యజమానులు, కీలకమైన సేవలను అందించేవారిపై అనవసరమైన ఆర్థిక భారాలను స ృష్టిస్తుందని , కార్మిక కొరతను మరింత తీవ్రతరం చేస్తుందని బోంటా పేర్కొన్నారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ రుసుమును సెప్టెంబర్ 2025లో అమలు చేస్తూ, సెప్టెంబర్ 21 తర్వాత దాఖలు చేసిన హెచ్-1బీ పిటిషన్లకు దీనిని వర్తింపజేసింది. ఏ దరఖాస్తులు రుసుముకు లోబడి ఉంటాయో లేదా మినహాయింపులకు అర్హత కలిగి ఉంటాయో నిర?యించడానికి డీహెచ్ఎస్ కార్యదర్శికి విచక్షణాధికారం ఇచ్చింది. ఈ విధానం ఆసుపత్రులు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులపై ఆధారపడే ఇతర ప్రజా సేవా ప్రదాతలను ప్రభావితం చేస్తుంది.ఈ రుసుము అడ్మినిస్ట్రేటివ్ ప్రొసీజర్ చట్టం, యూఎస్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. చారిత్రాత్మకంగా, హెచ్-1బీ రుసుములు పరిపాలనా ఖర్చులకు మాత్రమే పరిమితం చేయబడ్డాయని, %వి%100,000 రుసుము కాంగ్రెస్ మంజూరు చేసిన అధికారాన్ని మించిపోయిందని, సరైన నియమాలను రూపొందించే విధానాలను దాటవేస్తుందని వారు వాదిస్తున్నారు. హెచ్-1బీ కార్యక్రమం %ఖా% యజమానులు నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులను నియమించుకోవడానికి అనుమతిస్తుంది. చాలా ప్రైవేట్-రంగ వీసాలు ఏటా 65,000 వద్ద పరిమితం చేయబడ్డాయని, అడ్వాన్స్‌డ్-డిగ్రీ హోల్డర్లకు 20,000 అదనపు వీసాలు ఉన్నాయి. ఆసుపత్రులు, పాఠశాలలు వంటి ప్రభుత్వ లాభాపేక్షలేని సంస్థలు సాధారణంగా ఈ పరిమితి నుండి మినహాయించబడ్డాయి.ఈ ఫీజు వల్ల సిబ్బంది కొరత మరింత తీవ్రమవుతుందని రాష్ట్రాలు హెచ్చరిస్తున్నాయి. 2024%--%2025లో, యూఎస్ పాఠశాల జిల్లాలలో 74% ప్రత్యేక విద్య, శాస్త్రాలు, ఈఎస్ఎల్, విదేశీ భాషలలో బోధనా స్థానాలను భర్తీ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నివేదించాయి. ఆరోగ్య సంరక్షణలో, 2024లో దాదాపు 17,000 %ఎ-1దీ% వీసాలు వైద్యం, ఆరోగ్య వ ృత్తుల కోసం జారీ చేయబడ్డాయి, సగం మంది వైద్యులు మరియు సర్జన్లకు వెళుతున్నారు. 2036 నాటికి %ఖా% 86,000 మంది వైద్యుల కొరతను ఎదుర్కొంటుందని అంచనా.ఈ వ్యాజ్యాన్ని కాలిఫోర్నియా, మసాచుసెట్స్‌లు నడిపిస్తున్నాయని, అరిజోనా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, హవాయి, ఇల్లినాయిస్, మేరీల్యాండ్, మిచిగాన్, మిన్నెసోటా, నెవాడా, నార్త్ కరోలినా, న్యూజెర్సీ, న్యూయార్క్, ఒరెగాన్, రోడ్ ఐలాండ్, వెర్మోంట్, వాషింగ్టన్, విస్కాన్సిన్‌లకు చెందిన అటార్నీ జనరల్‌లు చేరారు. హెచ్-1బీ వీసా నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులకు కీలకమైన మార్గం, ఇందులో టెక్నాలజీ, హెల్త్‌కేర్, విద్యా పరిశోధనలలోని అనేక మంది భారతీయ కార్మికులు ఉన్నారు. కొత్త రుసుము ఈ ప్రతిభను పొందే అవకాశాన్ని బెదిరిస్తుందని రాష్ట్రాలు వాదిస్తున్నాయి, ఇది అవసరమైన ప్రజా సేవలు, ఆర్థిక వ ృద్ధికి చాలా ముఖ్యమైనది.

## జనవరి 6న శివకుమార్ సీఎం అవుతారు

### 99 శాతం పక్కా : కాంగ్రెస్ ఎమ్మెల్యే

**టి మీడియా ,డిసెంబర్ 13, బెంగుళూర్ :**



కర్ణాటక రాజకీయాల్లో మరోసారి ముఖ్యమంత్రి పదవి చుట్టూ చర్చ మొదలైంది. ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న డీకే శివకుమార్ త్వరలోనే ముఖ్యమంత్రి అవుతారని కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనవరి 6న శివకుమార్

మిగతా 3లో..

## ఒట్టేసి చెప్పండి, నాకే ఓటేశారా..?

2లో..

# ఆగని అదృశ్యం కేసులు

- వారిలో ఎక్కువమంది ఎవరంటే

**టి మీడియా ,డిసెంబర్ 13, విజయవాడ :**
వివిధ కారణాలతో కనిపించకుండా పోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఇందులోనూ ఆచూకీ తెలియని వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి తక్కువ సమయంలోనే మిస్సింగ్ కేసులను ఛేధిస్తున్నారు. కనిపించకుండాపోయిన వారిలో మహిళలతోపాటు పురుషులూ ఉండడం గమనార్హం. విజయవాడ నగర కమిషనరేట్‌లో ఈ కేసులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికి 861 కేసులు నమోదవగా వీరిలో 55 మంది మహిళల వివరాలు తెలియలేదు. గత ఏడాదితో పోలిస్తే ఇది తగ్గింది.సింగ్‌నగర్ యువతి (20) తన ప్రియుడితో కలసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. పెళ్లి చేసుకునేందుకు ఇద్దరూ తిరుపతి వెళ్లారు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. యువకుడి సెల్ టవర్ లొకేషన్ తిరుపతి రావడంతో పోలీసులు వెళ్లి ఇద్దరినీ తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. జగ్గయ్యపేట మండల యువతి (22) కనిపించడం లేదని తల్లిదండ్రులు ఠాణాలో ఫిర్యాదు చేశారు. అదే గ్రామ యువకుడితో కలసి వెళ్లిపోయిందని తేలగా వారి సీడీఆర్ ఆధారంగా ఆచూకీ తెలుసుకుని తీసుకొచ్చారు.



**వారిలో మహిళలు, బాలికలే అధికం**
తప్పిపోతున్న వారిలో ఎక్కువ మంది మహిళలు, బాలికలే. 2025లో ఇంటి నుంచి వెళ్లిన వారిలో 162 మంది ఆచూకీ దొరకలేదు. వీరిలో 55 మంది మహిళలు, మిగిలిన 11 మంది బాలికలున్నారు. గతంతో పోలిస్తే మెరుగుదల కనిపిస్తోంది. 2024లో 1,214 మంది తప్పిపోగా 1,116 మంది ఆచూకీ లభించింది. చాలాప్రాంతాల్లో 10 వేల సీసీ కెమెరాలు పెట్టారు. వీటిలో నమోదైన దృశ్యాలు, కాల్ డేటా ఆధారంగా పోలీసులు కేసులు ఛేధిస్తున్నారు.

**ప్రేమ వ్యవహారాలే ఎక్కువ**
తప్పిపోతున్న కేసుల్లో ప్రధానంగా కుటుంబ కలహాలే కారణం. తల్లిదండ్రుల మధ్య సఖ్యత లేమి, పిల్లల ఆలన కొరవడటం, దురలవాట్లకు గురై ఇంటి నుంచి పారిపోతున్నారు. ఇది యుక్త వయస్కుల్లో ఎక్కువగా ఉంది. ప్రేమ వ్యవహారమూ కారణమే. ఇది యువతుల్లో ఎక్కువగా ఉంది. ఇంట్లో వారు ప్రేమను తిరస్కరించడంతో బయటకెళ్లి పెళ్లి చేసుకుంటున్నారు. వివాహేతర సంబంధాలూ గణనీయంగా ఉంటున్నాయి. పలువురు మోసగాళ్ల బారిన పడి గృహిణులు వెళ్లిపోతున్నారు. ఇలాంటి వారి జాబితాలో పురుషులూ ఉన్నారు.మరోవైపు సామాజిక మాద్యమాల్లో పరిచయాలు, తెలియని వ్యక్తులను కలవడం, ఇన్?స్టాగ్రాంలలో చాటింగ్?లు, ఫోన్? కాల్స్?తో సాన్నిహిత్యం చివరకు మోసపోవడం. ఇటీవల ఇటువంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయి. కాకినాడకు చెందిన 17 ఏళ్ల బాలిక ఇన్‌స్టాగ్రామ్‌లో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన యువకుడితో పరిచయం పెంచుకుంది. అతని మాటలు నమ్మి సుమారు 20 తులాల బంగారంతో హైదరాబాద్‌లో ఉన్న అతని వద్దకు వెళ్లింది. పోలీసులు వారిని తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. పదో తరగతి చదువుతున్న ఓ బాలికను ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ యువకుడు మాటలో మాయ చేశాడు. అతడిని కలవడానికి ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయింది. పోలీసులు సాంకేతికత ఆధారంగా ఆమె ఆచూకీ గుర్తించి, కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

## వ్యక్తిని హత్య కాల్చి బూడిద చేసిన గ్రామస్తులు

**టి మీడియా ,డిసెంబర్ 13, నిర్మల్ :**
మంత్రాలు చేస్తున్నాడనే నెంపతో ఓ వృద్దున్ని గ్రామస్తులు అత్యంత కిరాతకంగా హత్య చేసి కాల్చి చంపిన ఘటన నిర్మల్ జిల్లా ఉడుంపూర్ గ్రామపంచాయితీ పరిధిలో వెలుగు చూసింది. గండి గోపాల్‌పూర్‌కు దేశినేని భీమయ్య (55) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు మూతి మల్లేష్ (23), నరేష్ (21) అనే ఇద్దరు యువకులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా దట్టమైన అడవిలో కాల్చి పడేశారు. ఈ నెల 10న ఈ దారుణం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఘటన.పశువులను అడవిలోకి మేతకు తీసుకు వెళ్లిన స్థానిక పశువుల కాపారులకు అడవిలో బూడిద, కొంత భాగం మిగిలిన ఎముకలు కనిపించాయి. అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. గ్రామంలోని భీమయ్య కనిపించకుండా పోవడం అడవిలో మృతదేహాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు స్థానికులు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. అనుమానస్తులను అదుపులోకి తీసుకుని విచారించగా.. తామే హత్య చేసినట్లు నిందితులు మల్లేష్, నరేష్ లు ఒప్పుకున్నారు.తన తల్లి అనారోగ్యానికి గురవడంతో భీమయ్యే మంత్రాలు చేశాడని బావించిన ఇద్దరు అన్నదమ్ములు.. భీమయ్యను కర్రలతో చితకబాది హత్య చేసినట్టు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. చనిపోయాడని నిర్ధారించుకున్నాక అడవిలో చితి పేర్చి కాల్చి వేశామని తెలిపారు. దీంతో నిందితులు ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు పోలీసులు.



## కోనసీమ జిల్లా వృద్ధాశ్రమంలో సినీనటి వాసుకి (పాకీజా) ఆశ్రయం

**టి మీడియా ,డిసెంబర్ 13, కోనసీమ :**
ఒకప్పటి సినీ నటి వాసుకి (పాకీజా) కొంత కాలంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటున్నారు. తమిళనాడుకు చెందిన ఆమె మోహన్‌బాబు హిట్ సినిమా 'అసెంబ్లీ రౌడీ'తో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఈ మూవీతో వచ్చిన గుర్తింపుతో ఆమెకు పెదరాయుడు, రౌడీ ఇన్‌స్పెక్టర్, మేజర్ చంద్రకాంత్, బ్రహ్మ ఇలా అనేక సినిమాల్లో అవకాశం దక్కింది. దీంతో పేరు, డబ్బు సంపాదించింది. కానీ సంపాదించినదంతా పోగొట్టుకుని ఖాళీ చేతులతో, కడుపు మాడ్చుకుంటూ బతికే దుస్థితికి చేరుకుంది. అయితే, ఆమె దుర్భర జీవితం గడుపుతున్న విషయం సోషల్ మీడియాలో కొంత కాలంగా వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో ఆత్రేయపురంలోని శ్రీరామ వృద్ధాశ్రమం నిర్వాహకుడు జల్లి కేశవరావు ఆమెకు ఆశ్రయం కల్పించారు. ప్రస్తుతం ఆమె ఆయన నిర్వహిస్తున్న ఆశ్రమంలోనే పాకీజా ఉన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలోని శ్రీరామ వృద్ధాశ్రమంలో పాకీజా కొంత కాలంగా ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పటికే ఆమె ఆధార్ కార్డులో చిరునామా మార్పునకు కేశవరావు సహకరించారు. ఆమెకు ఏపీ ప్రభుత్వం నుంచి పింఛనుతోపాటు బియ్యం కార్డు మంజూరు చేస్తే ఆమెకు కాస్త ఆసరాగా ఉంటుందని ప్రభుత్వాన్ని కేశవరావు కోరారు. ఇప్పటికే తన వద్ద చాలామంది వఅద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. తనను తెలుగువారికి పరిచయం చేసిన మోహన్‌బాబు కుటుంబం రుణం తీర్చుకోలేనిదని పాకీజా అన్నారు. కొద్దిరోజుల క్రితం ఆయన కుమారుడు మంచు విష? తన పరిస్థితిని చూసి చలించిపోయారని గుర్తుచేసుకున్నారు. తన కళ్లకు శస్త్రచికిత్స చేయించారని ఆమె తెలిపారు. పాకీజాకు ఇప్పటికే చిరంజీవి ఆర్థిక సాయం చేశారనే విషయం తెలిసిందే.



## ఒట్టేసి చెప్పండి, నాకే ఓటేశారా..?

- దేవుడి ఫొటో పట్టుకుని ఇంటింటికీ ఓడిన అభ్యర్థి

**టి మీడియా ,డిసెంబర్ 13, హైదరాబాద్ బ్యూరో:**
తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం పలు గ్రామాల్లో చిత్రవిచిత్రాలు వెలుగు చూస్తున్నాయి. నల్గొండ జిల్లా నార్కట్?పల్లి మండలం ఔరవాణిలో బీఆర్?ఎస్? మద్దతుదారుడు బాలరాజు మొదటి విడత ఎన్నికల్లో ఓట్ల కోసం రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేశాడు. తీరా ఫలితాల్లో 448 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి దేవుడి ఫొటో, పురుగుమందుల డబ్బా చేత పట్టుకుని ఇంటింటికి తిరుగుతూ ఓటుకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అభ్యర్థించారు.డబ్బులు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఓట్లు వేశామని చెబుతుండటంతో అయితే ఎలా ఓడిపోయాను అంటూ ఓటర్లను నిలదీశాడు. దేవుడిపై ప్రమాణం చేసి ఓటు వేశారో లేదో చెప్పాలని ఓటు వేయకపోతే తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్? చేశాడు. ఔరవాణి గ్రామ పంచాయతీలో మొత్తం 1577 ఓట్లు ఉండగా, 1494 ఓట్లు పోలయ్యాయి. ఇందులో కాంగ్రెస్? బలపర్చిన పరమేశ్? 448 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థి బాలరాజు కన్నీరు. మున్నీరుగా విలపిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటున్నాడు.



**మహబూబాబాద్ జిల్లాలో ....**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి కుటుంబ సభ్యులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మీరు మాకు ఓటు వేయకపోవడంతోనే మేము ఓడిపోయాం. మాకు ఓటు వేస్తే ఓటు వేసినట్లు ప్రమాణం చేయాలి. ఓటు వేయని పక్షంలో మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వండి అంటూ ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేసిన డబ్బులను తిరిగి వసూలు చేసిన ఘటన మహబూబాబాద్? జిల్లా సోమ్లా తండాలో చోటు చేసుకుంది.ఎన్నికలకు ముందు రోజు తండాలోని ఓటర్లకు ఓటుకు రూ.1500 చొప్పున, ఇంటికి ఒక కోడిని కాంగ్రెస్? మద్దతుదారు పంచారు. కాంగ్రెస్? రెబల్? రూ.2000 పంపిణీ చేశారు. ఎన్నికల్లో 17 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్? రెబల్? అభ్యర్థి ఇస్లావత్? సుజాత బాలాజీ గెలుపొందారు. ఓడిపోయిన కాంగ్రెస్? పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్యా కౌసల్య, భర్త ధల్? సింగ్?, కుమారుడు సందీప్?లు జెండా పట్టుకొని ఇంటింటికీ తిరుగుతూ మీరు ఓటు వేయకపోవడం వల్లనే మేం ఓడిపోయాం.మాకు ఓటు వేసినట్లు కులదైవం జెండా పట్టుకొని ప్రమాణం చేయండి. ప్రమాణం చేయని పక్షంలో మేం పంపిణీ చేసిన డబ్బులు మాకు ఇవ్వండి అంటూ తిరిగి డబ్బులు వసూలు చేశారు. ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడి నుంచి అందరినీ చెదరగొట్టారు. కానీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి మాత్రం మరోలా సమాధానం ఇస్తున్నారు. తాను గుడి వెళ్లేందుకు సిద్ధమయ్యానని అందుకే ఇంటింటికీ వెళ్లి డబ్బులు అడుగుతున్నానని అన్నారు.



## రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

- గైర్హాజరైన వారిపై చర్యలు
- కలెక్టర్ బాదావత్ సంతోష్

**టి మీడియా ,డిసెంబర్ 13, నాగర్ కర్నూల్:**
నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం 7 మండలాల్లో జరగనున్నాయి.శనివారం ఆయా మండల కేంద్రాల్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయగా ఎన్నికల సిబ్బంది సామాగ్రిని సేకరించారు. ఆయా మండలాల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందిపై వెంటనే సస్పెన్షన్‌కు ఉత్తర్వులివ్వాలని డీఈఓను ఆదేశించారు. రెండో విడత ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి పోలింగ్ కేంద్రంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. శనివారం పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలు, తిమ్మాజీపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు.

## బోల్తా పడిన బొలెరో వాహనం

- ఐదుగురికి స్వల్ప గాయాలు

**టి మీడియా ,డిసెంబర్ 13, పెద్దపల్లి :**
సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల వద్ద రాజీవ్ రహదారిపై శనివారం తెల్లవారుజామున బొలెరో వాహనం టైరు పగిలి బోల్తా పడటంతో ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. చంద్రపూర్ నుండి సుల్తానాబాద్ కు వాహనంలో పొలం పనుల కోసం వస్తున్న కూలీలు ఈ ప్రమాదానికి గురయ్యారు. కూలీలు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాకు చెందిన వారు.. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108 వాహనంలో గాయలకు గురైన వారిని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. బొలెరో వాహనం బోల్తాపడిన సమయంలో ఎదురుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ మేరకు ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



## డిమాండ్లు నెరవేరేవరకు ఉద్యమం


- బీసీ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ కోమటిపల్లి

**టీ మీడియా, డిసెంబర్ 13, పెద్దపల్లి**
తెలంగాణలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఈ మేరకు బీసీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాగ రుషి అరుణ్ కుమార్ ,ఉపాధ్యక్షులు, బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జసత్వం ఆధ్వర్యంలో కోమటిపల్లి రాజేందర్ నేత బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దానికి బీసీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున %దీజ% రిజర్వేషన్ల ప్రైవేట్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని తెలంగాణ ఎంపీలఇంటి ముందు ముందు నిరసన తెలిపినారు.




# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**టి మీడియా ,డిసెంబర్ 13, ముంబై:**
మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొద్దిరోజులుగా ఆయన వృద్ధాప్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన తన స్వస్థలం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో తుదిశ్వాస విడిచారు. రాజకీయ దురంధరుడిగా శివరాజ్‌పాటిల్‌కు పేరుంది. ఆయన ఐదు దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్నా రు. జాతీయ రాజకీయాల్లో ముఖ్యభూమిక పోషించారు. సమర్థుడైన పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారు.కేంద్ర ప్రభుత్వంలో అనేక కీలక పదవులు అలంకరించారు. లోక్‌సభ స్పీకర్‌గా, కేంద్ర హోం మంత్రిగా సహా పలు మంత్రిత్వ శాఖల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారు. 1935 అక్టోబర్ 12న ఆయన లాతూ ర్ జిల్లాలోని చకూర్ ప్రాంతంలో జన్మించారు. ముంబై విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1967లో లాతూర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు.1972, 1978లో రెండుసార్లు లాతూర్ ఎమ్మెల్యేగా గెలిచారు. లాతూరు లోక్‌సభ స్థానం నుంచి ఏకంగా ఏడు సార్లు (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) ఎంపీగా గెలిచారు. 1991 96 వర కు లోక్‌సభ స్పీకర్‌గా సేవలందించారు. ఆయన హయాంలోనే పార్లమెంటు కార్యకలాపాల ప్రసారం కోసం సాంకేతికత అందు బాటులోకి వచ్చింది. పార్లమెంట్‌లో లైబ్రరీ భవన నిర్మాణం పూర్తయింది.2004లో ఆయన కేంద్ర హోం మంత్రిగా సేవలందించారు. 2010 నుంచి 2015 వరకు పంజాబ్ గవర్నర్‌గా సేవలందించారు. ఆయన మర ణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.



## భార్య తనను టార్చర్ పెడుతోందని ఉరి

- వేదనను వివరిస్తూ ఆత్మహత్య వీడియో

**టి మీడియా,డిసెంబర్ 12,గణపురం:**
మండలం(జయశంకర్ భూపాల పల్లి: సీతరాంపురం గ్రామానికి బాలాజీ రామాచారి వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య మనస్పర్థాలు వచ్చాయి. దీంతో తరుచూ గొడవలు జరుగుతున్నాయి.ఈక్రమంలో భార్య సంధ్య తన తల్లిగారింటి వద్ద ఉంటోంది. తాజాగా 11వ తేదీన రామాచారి భార్య సంధ్య ఓటు వేయడానికి సీతరాంపురం వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి పక్కా ప్లాన్ తో ఉరివేసి హత్య చేశాడు, అనంతరం తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు..భార్య సంధ్యను ఉరి వేసిన అనంతరం రామాచారి వీడియో విడుదల చేయడమే కాకుండా వాట్సప్ స్టేటస్ కూడా పెట్టుకున్నాడు. వీడియోలో ఆయన తన ఆవేదనంతా వెల్లగక్కాడు. తన భార్యతో ఇబ్బంది పడుతున్నానని, దీంతోనే తాను భార్యకు ఉరి వేసినట్లు చెప్పుకొచ్చారు. అనంతరం ఆయన కూడా ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## అదుపుతప్పి బోల్తా పడిన బొలెరో వాహనం..

- ఐదుగురికి స్వల్ప గాయాలు..

**టి మీడియా ,డిసెంబర్ 13,సుల్తానాబాద్ :**
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల వద్ద రాజీవ్ రహదారిపై శనివారం తెల్లవారుజామున బొలెరో వాహనం టైరు పగిలి బోల్తా పడటంతో ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. చంద్రపూర్ నుండి సుల్తానాబాద్ కు వాహనంలో పొలం పనుల కోసం వస్తున్న కూలీలు ఈ ప్రమాదానికి గురయ్యారు. కూలీలు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాకు చెందిన వారు.. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108 వాహనంలో గాయలకు గురైన వారిని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. బొలెరో వాహనం బోల్తాపడిన సమయంలో ఎదురుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ మేరకు ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



## ప్రీమియర్ పోస్టర్ ఆవిష్కరణ

**టీ మీడియా, డిసెంబర్ 13, పెద్దపల్లి:**
పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే పెద్దపల్లి ప్రీమియర్ లీగ్ పోస్టరును శనివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో జరిగే క్రీడలకు తమ శాఖ సహకారం ఎల్లవేళలా ఉంటుందని,గ్రామీణ క్రీడాకారుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంటులు ఉపయోగపడుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పిపిఎల్ నిర్వాహకులు రాధాస్వామి, క్రాంతిని ,కమిషనర్,అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, టిపిఎస్ వినయ్, సాబీర్ ఖాన్, రేవల్లి స్వామి, కానుకుర్తి కార్తీక్, బండి అనిల్, బూత్కూరి రాజేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తా

- సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్

**టీ మీడియా, డిసెంబర్ 13, పెద్దపల్లి రూరల్:**
కాసులపల్లి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు తనకు సర్పంచ్‌గా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన శ్రీనివాస్, ప్రజల శ్రేయస్సును కాంక్షించే "బ్యాట్ "గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ వివక్ష లేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని శివాల శ్రీనివాస్ వివరించారు. గత బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు కొందరికి మాత్రమే అందేవని, వాటి అమలులో లోపాలు ఉండేవని ఆయన ఆరోపించారు. ప్రజలు ఆలోచించి,ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్న తనను సర్పంచ్‌గా గెలిపిస్తే,కాసులపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో అర్హతలను బట్టి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐదేళ్లలో కాసులపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని శ్రీనివాస్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్పీకర్ ముందు ఈనెల 19వ తేదీ డెడ్‌లైన్

- ఆలోగా తేలనున్న పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారం




**టి మీడియా ,డిసెంబర్ 13,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై ఈ నెల 19వ తేదీ లోపల స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర?యం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే 8 మందిపై విచారణ పూర్తి చేసి నిర?యాన్ని రిజర్వ్ చేసిన స్పీకర్ మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు రెండు సార్లు నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విషయమై న్యాయసలహా తీసుకుని వీలైనంత త్వరలో స్పీకర్ తన నిర?యాన్ని ప్రకటించనున్నారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ నేతలు**

తెలంగాణలో పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ ప్రసాద్ కుమార్ విచారణ నిర్వహిస్తున్నారు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, గద్వాల నుంచి బండ్ల క ృష? మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంత ృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**రెండు నెలల సమయం కావాలన్న స్పీకర్ కార్యాలయం**

విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఏడాది జులై 31వ తదీన ఆ పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమర్ బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ వేగవంతం చేశారు. నిర్దేశించిన మూడు నెలల గడువులోపు విచారణ పూర్తి చేయకపోవడంపై నవంబర్‌లో సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్న సుప్రీంకోర్టు, త్వరగా నిర?యం తీసుకోవాలని స్పష్టం చేసింది. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా స్పీకర్‌ను హెచ్చరించింది. నోటీసులు అందుకుని స్పందించిన 8 మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసేందుకు మరో రెండు నెలలు సమయం కావాలని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ సందతరేలోనే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

**అభివృద్ధి పనుల కోసమే సమావేశం**

ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు చెంది ఇప్పటికే క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తయింది. ఆ ఎమ్మెల్యేలపై నిర?యం రిజర్వ్ చేసిన స్పీకర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల విషయంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా వివరణ ఇవ్వకుండా మరింత సమయం కావాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని తమ వాదనల్లో స్పష్టం చేశారు. ఇప్పటికీ తాము సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని వెల్లడించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో అధికారికంగా చేరలేదని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. తమ నియోజకవర్గాల అభివ ృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రితో సమావేశమైనట్లు తెలిపారు.

**ఈ నెల 19వ తేదీలోగా నిర్ణయం ప్రకటించాలి**

పశ్చిమ బెంగాల్ హైకోర్టు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడడంతో ఇక్కడ తెలంగాణ ఎమ్మెల్యేల విషయంలోనూ అదే జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ఇద్దరు కూడా పార్టీ మారినట్లు పూర్తి ఆధారాలు బీఆర్ఎస్ నాయకులు స్పీకర్?కు నివేదించడంతో వీరిపై అనర్హత వేటు పడే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తమ నాయకుడిపై వేటు పడితే ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమవుతున్నట్లు ఆ ఇద్దరు ఎమ్మెల్యేల సన్నిహితులు చెబుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు కూడా ఈ నెల 19వ తేదీకి ముగియనుండడంతో ఆ లోగా స్పీకర్ తన నిర?యాన్ని ప్రకటించాల్సి ఉంది. సుప్రీంకోర్టు నిషితంగా పరిశీలిస్తున్న ఈ వ్యవహారంలో స్పీకర్ నిర?యం కీలకం.



# సర్పంచ్‌లతో కేటీఆర్ భేటీ

- కాంగ్రెస్ అక్రమాలపై ప్రజా తీర్పు

**టి మీడియా ,డిసెంబర్ 13,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి అదుతే విజయం సాధించిన నూతన సర్పంచులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో పలు జిల్లాల నుంచి తరలివచ్చిన నూతన సర్పంచులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వందలాదిగా తరలివచ్చిన సర్పంచులు, పార్టీ నేతలతో కేటీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ సందతరేగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగం చేసినా, ఎన్ని అక్రమాలకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే నిలిచారని అన్నారు. మొదటి దశ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు భారీగా గెలవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చిన ప్రతి ఒక్కరి పోరాట పటిమను కేటీఆర్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు పదుల సంఖ్యలో విజయం సాధించడం గమనార్హం. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచులు కేటీఆర్‌ను కలిశారు. "స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే ఇంత పెద్ద ఎత్తున మన సర్పంచులు గెలవడం.. కాంగ్రెస్ పాలన పట్ల ఉన్న తీవ్ర ప్రజా వ్యతిరేకతకు, బీఆర్ఎస్ పట్ల ఉన్న ప్రజా సానుకూలతకు నిదర్శనం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నల్లగొండ, రంగారెడ్డి, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ తదితర జిల్లాల నుంచి వచ్చిన సర్పంచులు కేటీఆర్‌ను కలిశారు. రానున్న వారం, పది రోజుల పాటు కేటీఆర్ వరుసగా వివిధ జిల్లాల నుంచి వచ్చే నూతన సర్పంచులను కలుసుకోనున్నారు. వారిని సత్కరించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, వివిధ జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సమస్యలు సృష్టించే వారిపై కఠిన చర్యలు

- డిసిపి బి. రామ్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 13, పెద్దపల్లి:**

పెద్దపల్లి నియోజకవర్గ ధర్మారం మండలం లో జరగబోయే రెండవ విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్ కు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలిపారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు స ృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి .క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో పెద్దపల్లి ఏసీపీ జి. క ృష?, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీని ఓడిస్తేనే బీసీ రిజర్వేషన్లకు మేలు

- జాతీయ స్థాయి పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం
- తాడూరి శ్రీమన్నారాయణ



**టి మీడియా ,డిసెంబర్ 13,పెద్దపల్లి :**

ఓబీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ ప్రక్రియ ద్వారా సాధించేందుకు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం నడిపేందుకు రాహుల్ గాంధీ నేత ృత్వంలో వ్యూహరచన జరుగుతుందని ఓబీసీ ఉద్యమకారులు తాడూరి శ్రీమన్నారాయణతో పాటు గుంటి స్వరూప క ృష? మల్లికార్జున హసీనా తెలిపారు. శనివారం న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం సందర్శించి జాతీయ స్థాయిలో ఓబీసీ ఉద్యమం ఆవశ్యకతపై ఏఐసిసి అగ్ర నాయకులకు వివరించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వము లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై అసెంబ్లీ గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి బిల్లు పంపిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టలేదని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించాలని ఏఐసిసి పెద్దలను కోరినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు. రాష్ట్రపతికి పంపిన బిసి బిల్లును బిజెపి భాగస్వామ్య ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు 42% రిజర్వేషన్లపై పార్లమెంట్లో ప్రస్తావించకపోవడం సిగ్గుచేటన్నారు. బీసీ ప్రధానమంత్రి అయిన మోడీ 50% బీసీ సీలింగ్ ను రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించాలని శ్రీమన్నారాయణ డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని, ఓబిసి రిజర్వేషన్ వర్తింపచేయడం ద్వారా అర్థమైనట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోదో యాత్రలో భాగంగా రాజ్యాంగం ప్రకారం సంపదలో ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాలలో ఎవరి వాటవారికి ఇచ్చేందుకు రవి ముందుకు రావడం అర్షనీయమని అన్నారు. రాహుల్ గాంధీ ద్వారానే చట్టసభలతో పాటు స్థానిక సంస్థలలో ఓబీసీ రిజర్వేషన్ల సాధన జరుగుతుందని, భారత ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం

(మొదటిపేజీ తరువాయి...)

ప్రమాదకరస్థాయిలోనే ఉంది. ఘజియాబాద్, నోయిడాలో ఏక్యూఐ స్థాయిలు 422గా నమోదయ్యాయి.

**కమ్మేసిన పొగమంచు**

వాయు కాలుష్యానికి తోడు నగరంలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ద ృశ్యమానత పడిపోయింది. దీంతో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. విజిబిలిటీ పడిపోయినప్పటికీ విమాన రాకపోకలు సాధారణ స్థాయిలోనే ఉన్నాయని తెలిపింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. మరోవైపు ఉత్తర భారతం అంతటా సీజన్‌లో మొదటిసారిగా దట్టమైన పొగమంచు ఏర్పడింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోనూ పొగమంచు పరిస్థితులు ఏర్పడ్డాయి. యూపీ, పంజాబ్‌లో విజిబిలిటీ 50 మీటర్లకంటే తక్కువగా నమోదైంది. దీంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంత ృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# జనవరి 6న శివకుమార్ సీఎం అవుతారు

(మొదటిపేజీ తరువాయి...)

సీఎం అయ్యే అవకాశం 99 శాతం ఉందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.

**ఆ సమయం వచ్చేసింది**

రామనగరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అయిన ఇక్బాల్ హుస్సేన్ శనివారం మీడియాతో మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఉన్న సిద్ధరామయ్య ఈ పదవిని శివకుమార్‌కు అప్పగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీకి, ప్రభుత్వానికి ఎంతో సేవ చేసిన డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

**99 శాతం అవకాశం ఉంది**

డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారా అనే ప్రశ్నకు స్పందించిన హుస్సేన్, "జనవరి 6న ఆయన సీఎం అయ్యే అవకాశం 99 శాతం ఉంది" అని చెప్పారు. ఆ తేదీకి ప్రత్యేక ప్రాధాన్యం ఉందా అని మీడియా ప్రశ్నించగా, "నాకూ తెలియదు. ఇది ఒక రకంగా యాద ృఛికంగా వచ్చిన తేదీ. అందరూ ఇదే మాట్లాడుకుంటున్నారు. జనవరి 6 కావొచ్చు, లేదంటే జనవరి 9 కావొచ్చు. ఈ రెండు తేదీలే వినిపిస్తున్నాయి" అని తెలిపారు. ఇటీవల కాలంలోనే శివకుమార్‌ను సీఎం చేయాలనే తన కోరికను బహిరంగంగా వెల్లడించిన హుస్సేన్, ఇప్పుడు మరింత స్పష్టంగా వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఆయన డీకే శివకుమార్‌కు గట్టి మద్దతుదారుడిగా పేరు ఉంది.

**కాంగ్రెస్‌లో సీఎం మార్పుపై చర్చలు**

కరా?టకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సమయంలోనే ముఖ్యమంత్రి పదవి అంశంపై ఒప్పందం కుదిరిందన్న ప్రచారం ఉంది. కొంతకాలం సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారనే పవర్ షేరింగ్ ఫార్ములాపై అప్పట్లో పెద్ద చర్చ జరిగింది. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిజంగా సీఎం మార్పు జరుగుతుందా? లేదా ఇది కేవలం వ్యక్తిగత అభిప్రాయమేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**బీజేపీ నేత వ్యాఖ్యలు కూడా ఆసక్తికరం**

ఇదిలా ఉండగా, ఈ అంశంపై బీజేపీ నేతలు కూడా స్పందించారు. కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ వి. సోమన్న మాట్లాడుతూ, తాను కరా?టక హోం మంత్రి జి. పరమేశ్వరకు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తుమకూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారం రావడం అద ృష్టం. పరమేశ్వర హోం మంత్రిగానే ఉండిపోతారని నేను ఎప్పుడూ ఊహించలేదు. ఆయన సీఎం కావాలని మా కోరిక. నా కోరిక మాత్రమే కాదు, తుమకూరు ప్రజలందరి ఆకాంక్ష ఇదే" అని సోమన్న అన్నారు. అయితే డీకే శివకుమార్ గురించి ప్రశ్నించగా, "అది రెండో విషయం. ఎవరు ఏమవుతారనేది వారి అద ృష్టంపై ఆధారపడి ఉంటుంది. అయితే అద ృష్టం కంటే ప్రవర్తన, నడవడిక ఎంతో ముఖ్యం" అని వ్యాఖ్యానించారు.

## ఓటు వేసేందుకు వెళ్తుండగా ఘోరం..

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం




**టి మీడియా ,డిసెంబర్ 13, పెద్దశంకరంపేట:**

మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘోర ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పెద్దశంకరంపేటలో బైక్‌పై వెళు ్తన్న వారిని వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మ ృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మ ృతులను లింగమయ్య, సాయవ్వ, సాయి, మానసగా గుర్తించారు. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండలం మాగి గ్రామానికి చెందని లింగమయ్య కుటుంబం.. పంచాయతీ ఎన్నికల సందతరేగా ఓటు వేసేందుకు ఒకే బైక్‌పై వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ హ ృదయ విదారక సంఘటన పెద్ద శంకరంపేట సమీపంలోని 161వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఓటు వేయడానికి వెళ్తుండగా మ ృత్యువు కబళించింది. మ ృతులంతా హైదరాబాద్‌లోని లింగంపల్లిలో నివాసం ఉంటున్నారు. స్వగ్రామంలో పంచాయతీ ఎన్నికలల్లో ఓటు వేసేందుకు తమ ద్విచక్ర వాహనంపై సొంతవూరుకు ఈ కుటుంబం వెళ్తోంది. గమ్యస్థానానికి చేరుకోకముందే రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు వారిని కబళించింది. అతివేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. ప్రమాద ధాటికి నలుగురు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే 108 వాహనం వచ్చేలోపే నలుగురు తుదిశ్వాస విడిచారు. మ ృతదేహాలు రోడ్డుపై పడి ఉన్న తీరు చూసి స్థానికులను కన్నీరు పెట్టించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఒకే కుటుంబంలోని నలుగురు మరణించడంతో మాగీ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



## సర్పంచ్‌గా ఎస్వీవీ కరస్పాండెంట్ యాకాంతం గౌడ్

**టీ మీడియా , డిసెంబర్ 13, మహబూబాబాద్ :**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్(ఎస్వివి) కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ గురువారం జరిగిన ఎన్నికల్లో ఆయన స్వగ్రామమైన నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచుగా ఎన్నికయ్యారు. గతంలో గ్రామ ఉపసర్పంచిగా ఎన్నికైన యాకాంతం గౌడ్ గ్రామ అభివ ృద్ధికి ఐదేళ్లపాటు గ్రామ యువత తోడ్పాటుతో విశేషంగా క ృషి చేశారు. సర్పంచి పదవి ఈసారి ఆయన పోటీ చేయడానికి అనుకూలంగా రావడంతో సర్పంచిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శనివారం కేసముద్రం పట్టణంలోని ఎస్వీవీ పాఠశాలకు రాగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు యాకాంతం గౌడ్ కు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందతరేగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యాభివ ృద్ధితో పాటు, తన గ్రామ అభివ ృద్ధికి కూడా నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.



## ఖాకీ కొడుకు ఆకృత్యానికి ఐదుగురు బలి

- ఆర్టివో అధికారుల పేరుతో వసూళ్లు

**టి మీడియా ,డిసెంబర్ 13,చిలకలూరిపేట :**

జల్సాలకు అలవాటు పడ్డాడు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ పద్దతుల్లో దోచుకోవడం రివాజుగా మార్చుకున్నాడు. ఏం చేసినా ఎవరూ ఏం చేయలేరన్న ధీమా పెరిగింది. వరసగా ఆక ృత్యాలకు పాల్పడినా పోలీసులకు చిక్కకపోవడంతో మరింత ధైర్యం వచ్చింది. దీంతో హైవేపై దోపిడికి వేసిన ప్లాన్ వికటించి ఐదుగురు విద్యార్థుల ప్రాణాలు తీసింది. దీంతో అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు సహరించిన వారిని కూడా కటకటాల వెనక్కి పంపించారు. ఈ నెల నాలుగో తేదిన రాత్రి ఏడు ఎనిమిది గంటల సమయంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు ట్రాక్టర్ల లోడ్‌తో వెలుతున్న ట్రాలీని వెనక నుండి కారు వేగంగా ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల్లో నలుగురు అక్కడికక్కడే చనిపోగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. ఇంకొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మొదట ఈ ప్రమాదం కారు అతి వేగంగా రావడంతో జరిగిందని భావించారు. అయితే ఆ తర్వాత ఆర్ టి ఎ వాళ్లు ట్రాలీని హైవేపై నిలిపివేయడంతో ప్రమాదం చోటు చేసుకుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో రవాణా శాఖాధికారులు రంగంలోకి దిగి ట్రాలీని నిజంగా హైవేపై ఆపారా.. ఆపితే ఎవరూ ఆపారంటూ పల్నాడు జిల్లా డిటివో సంజీవ్ కుమార్ వివరాలు సేకరించారు. ఈ దర్యాప్తులో తమ శాఖకు చెందిన ఉద్యోగులెవరూ ట్రాలీని ఆపలేదని%ో% సిసి కెమెరాల్లో రికార్డైన కారు నంబర్ కూడా తమ ఉద్యోగులది కాదని చెప్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సిసి కెమెరా విజువల్స్ పరిశీలించగా ట్రాలీకి ఛేజ్ చేసి వచ్చిన కారులోని వ్యక్తులు ట్రాలీని ఆపుతున్నట్లు స్పష్టంగా కనిపించింది. ట్రాలీ పక్కకు తీసే సమయంలోనే సడన్ బ్రేక్ వేయడం ఆ తర్వాత ప్రమాదం జరగడం వెంటనే వెంటనే చోటుచేసుకున్నాయి. దీంతో ఆ ముందు వచ్చిన కారులో ఉన్న వాళ్లు ఎవరా అని పోలీసులు ఆరా తీశారు. ఈ దర్యాప్తులో కారులో ఉన్న వ్యక్తి వెంకట్ నాయుడు నర్సరావుపేట డిఎస్పీ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ కొడుకుగా తేల్చారు. అతనితో పాటు మరో నలుగురు వ్యక్తులు కారులో ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసకొని ప్రశ్నించగా ట్రాక్టర్ల ట్రాలీ వారిని బెదిరించి డబ్బు దోపిడి చేయాలని ప్లాన్ వేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలోనే ట్రాలీని వెంబడించిన వెంకట్ నాయుడు ముఠా హైవేలో కారు నిలిపివేసింది. అయితే వెంకట్ నాయుడు గతంలోనే అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. తక్కువ ధరకే బంగారం ఇస్తానంటూ నలభై లక్షల రూపాయలతో ఉడాయించిన కేసులోనూ వెంకట్ నాయుడు ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఇవే కాకుండా నకిలీ ఆర్టివో అధికారుల పేరుతో హైవేలో వాహనాలు ఆపి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు అనుమానిస్తున్నారు. ట్రాలీని ఆపడానికి వినియోగించిన కారును కూడా దొంగలించారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ముఠా అక్రమాలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదం కేసులో అరెస్ట్ చేశామని తర్వాత పోలీస్ కస్టడికి తీసుకొని ఇతర ఆరోపణలపై దర్యాప్తు చేస్తామని నర్సరావుపేట ఇంఛార్జి డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. ఐదుగురు విద్యార్థుల మరణానికి కారణమైన వెంకట అనుజ్ఞ నాయుడు, మహేష్, గోపి, నబీ బాషా, వెంకట రావు అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.